॥ " శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం " ॥

॥ రచన :- భద్రాచల - శ్రీ రామదాసు సంకీర్తన - 20.09.2021 ॥

॥ గానం : డా॥ కొల్లూరి వందన, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ॥

01. పల్లవి : రామజోగి మందు కొనరే । ఓ జనులారా ॥
రామజోగి మందు కొనరే । ఓ జనులారా ॥ ॥ రామజోగి ॥

02. అనుపల్లవి : రామజోగి మందు మీరు ప్రేమతో భుజియించరయ్యా ।
కామ క్రోధములనెల్ల కడకు పారద్రోలేమందు ॥ ॥ రామజోగి ॥

03. చరణం : మదమత్సర లోభములను మాటలో నిలిపేటి మందు ।
గుదిగొన్న కర్మములను గూడక యెడదోలు మందు ॥ ॥ రామజోగి ॥

04. చరణం : కాటుక కొండల వంటి కర్మము లెడబాపే మందు ।
సాటిలేని జగమునందు స్వామి రామజోగి మందు ॥ ॥ రామజోగి ॥

05. చరణం : కోటి ధనము లిత్తునని కొన్నను దొరకని మందు ।
సాటిలేని భాగవతులు స్మరణచేసి తలచు మందు ॥ ॥ రామజోగి ॥

06. చరణం : వాదుకు చెప్పిన గాని వారి పాపములు గొట్టి ।
ముదముతోనే మోక్షమిచ్చే ముద్దు రామజోగి మందు ॥ ॥ రామజోగి ॥

07. చరణం : ముదముతో భద్రాద్రి యందు ముక్తిని పొందించే మందు ।
సదయుడైన రామదాసు సద్భక్తితో గొలిచే మందు ॥ ॥ రామజోగి ॥

- - -